Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

జానపాడు.

సంపుటము 19 — 1927 సం॥ ఏప్రిల్ నెల. — సంచిక 1

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0
పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, మహబూబునగరంజిల్లా.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, సూర్యాపేట తాలూకా.
౩ బాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాడవరం.
౪ రామసింగుగారు- నెల్లుట్లసాపురసంస్థానములమేనేజరు- నెల్లుట్ల.
౫ శ్రీమద్వేంకటశేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, ఆల్లాదుర్గసంస్థానము.

పోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, విశాఖపట్టణంజిల్లా.
౨ ఎనమండ్ర లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ.
౩ రాజా వెంకటాద్ర్యప్పారావు, బహదరుగారు, ముయ్యూరుయెస్టేటు.
౪ రాజామంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౫ కొంగాడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౬ శ్రీరామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౭ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౮ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౯ టి. లక్ష్మణసింగుగారు, జోనగాం
౧౦ నెల్లుట్ల నరసింహారావుగారు, జోనగాం
౧౧ రంగాచార్యులుగారు, ముక్తార్యు, దేశముఖు, మసీదుపల్లి.
౧౨ చేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.
౧౩ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు
౧౪ పిశుపాటి వెంకటరాయశర్మగారు, కరపది
౧౫ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, ఇంగోలి.
౧౬ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానుకోండూరు
౧౭ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం

సహాయులు

౧ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రులుగారు, చెన్నపట్టణము.
౨ బుదంపాటి సుబ్బయ్యగారు, మర్చెంట్, కాకినాడ
౩ సంగెం రామారావుగారు, కుంటపల్లి.
౪ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల
౬ రంగావఝ్ఝుల రంగయ్యగారు, నర్సారావుపేట

చందాదారులు.

1 లంకా అంబయ్యశాస్త్రిగారు - అంబాపురం
2 ఇంద్రకంటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు - కర్నూలు
3 ధారా సీతారామయ్యగారు, తహశీలుదారు - గురిజాల
4 ప్రభల వీరరాఘవులుగారు, ప్లీడరు - తెనాలి
5 కురుగంటి పున్నయ్యగారు, ప్లీడరు - వంగోలు
6 యార్లగడ్డ రంగనాయకులు నాయుడుగారు - కారంచేడు
7 పట్టాభి రామస్వామిశాస్త్రులుగారు, భాస్కరాచార్యులు - బళ్ళారి
8 సుందరగిరి నరసింగరావుగారు, పట్వారి - కళ్ళేపల్లి
9 కొండాభోగి భూషణరావుగారు - చినకొండ్రుపాడు
10 రాచకొండ యజ్ఞనారాయణగారు - గారపాడు
11 చించినాడ వెంకటరత్నశాస్త్రిగారు - బెజవాడ
12 వెలిదెండ్ల సత్యనారాయణగారు, కరణం - చింతిరాల
13 దండెం రాజు లక్ష్మీనరసింహంగారు - పిడుగురాళ్ళ
14 వెల్లాల శివరామశాస్త్రిగారు - అయ్యవారిపల్లె
15 వేమూరు చెంచుకృష్ణయ్యగారు - నలదలపూరు
16 తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రిగారు - చందోలు
17 బెల్లంకొండ హనుమంతరావుగారు - పమిడిపాడు
18 చావలి వెంకటకృష్ణయ్య బియేబియలుగారు, జిల్లాకోర్టువకీలు - నర్సారావుపేట
19 కొండుభట్ల గోపాలకృష్ణయ్య బియేగారు, ప్లీడరు - నర్సారావుపేట
20 పురాణం రామలింగశాస్త్రిగారు . గుంటూరు
21 భువనగిరి బుచ్చిపరదేశి సోమయాజులుగారు, సబ్జడ్జికోర్టు క్లార్కు - గుంటూరు
22 ఎల్లేపెద్ది సాంబశివశాస్త్రి బి.యే.బి.యల్ గారు, జిల్లాకోర్టుప్లీడరు - గుంటూరు
23 లక్కరాజు గోపాలరావుగారు, హెడ్డక్కౌంటు - తెనాలి
24 మంచికంటి వెంకటరామయ్యగారు, కంట్రాక్టరు - నర్సారావుపేట
25 శ్రీకృష్ణానందాశ్రమము - మూలుపూరు
26 నడింపల్లి జగన్నాధరావుగారు, ప్లీడరు - నర్సారావుపేట
27 భువనగిరి ముకుంద రామయ్యగారు, కలెక్టరాఫీసుగుమాస్తా - గుంటూరు
28 పిల్లలమఱ్ఱి రామమూర్తిగారు - తెనాలి
29 పెద్దిభట్ల కృష్ణమూర్తిగారు - గుంటూరు
30 తూములూరి కోటయ్యగారు - పినపాడు

31 దివాకరుని కుటుంబశాస్త్రిగారు - దుగ్గిరాల
32 పెద్దిభట్ల రామేశ్వరరావుగారు - దుగ్గిరాల
33 పాటిబండ వెంకటరమణయ్యగారు - బెజవాడ
34 జింకా సుబ్బారావుగారు, వకీలు - గురిజాల
35 రాజరాజనరేంద్రాంధ్ర భాషానిలయము - హనుమకొండ
36 విశ్వేశ్వర గ్రంథాలయము - హుజూరాబాదు
37 అనుముల విశ్వనాథశాస్త్రిగారు - మడికొండ
38 జమలాపురం జగన్నాథరావుగారు - ఎఱ్ఱుబాలెం
39 రంగరాజు వరదయ్యగారు - వంగపాడు
40 దేవరపల్లి వెంకటాచలపతిరావుగారు - వరంగల్లు
41 శబ్దానుశాసనాంధ్రభాషామందిరము - వరంగల్లు
42 గొల్లపూడి రామనాథయ్యగారు, ప్లీడరు - వంగవోలు
43 వేలమూరి వెంకటసుబ్బారావుగారు, డిస్ట్రిక్టుమున్సిఫ్ - విశాఖపట్నం
44 బి. వి. నందయ్యగారు - బెంగుళూరు
45 పుచ్చా పట్టాభిరామయ్యగారు - తుమ్మలచెరువు
46 గవర్నమెంటు ట్రైనింగుస్కూలు - నర్సారావుపేట
47 కొడవటికంటి వెంకటప్పయ్యగారు, వాల్కాటుబ్రదర్సు కంపెని సబ్ఏజెంటు

నర్సారావుపేట

48 చతుర్వేదుల నరసింహయ్యగారు - విప్పర్లపల్లె
49 అద్దేపల్లి వెంకటప్పయ్యగారు, మర్చెంటు - బెజవాడ
50 సోమయాజుల వెంకటనరసింహంగారు - బెజవాడ
51 గ్రంథిసిరి వెంకటరామయ్యగారు - గ్రంథిసిరి
52 తులాబందుల చినబ్రాహ్మణయ్యగారు - వడ్డేశ్వరం
53 యువజనసంఘము - మంగళగిరి
54 మక్కపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు - అనమనమూరు
55 వసిష్ఠవేదాధ్యయనపాఠశాల - అమరావతి
56 దేవరాజు లక్ష్మీకాంతరావుగారు - ఆత్మకూరు
57 నెల్లూట్ల పాపయ్యపంతులుగారు - బమ్మెర
58 ప్రభల వెంకటసుబ్బయ్యగారు, కలెక్టరాఫీసుగుమాస్తా - గుంటూరు
59 కాచరాజు రామచంద్రరావు దేశపాండ్యాగారు - సింగరాజుపల్లె
60 మొసలి పాపిరెడ్డిగారు - కొమ్మెపల్లి

అభినవసరస్వతి

సంపుటము ౧౯ — జానపాడు — పరిభవ సం॥ చైత్రమాసము. — సంచిక ౧

జాతి.

ఇక్కాలి కాలంబున బహుజనులు మంచివృత్తినిబట్టి యెట్టివారికైన బ్రాహ్మణత్వము సిద్ధించుచున్నదని వాదించుచు నాయర్థము నే గ్రంథములయందును బత్రికలయందును వ్యక్తీకరించుచున్నారు. యిదేమన్న నిప్పుడుండు గ్రంథములు గల్పితములనియు నార్యగ్రంథములు తురకల పరిపాలనమునఁ గాల్పఁబడినవనియు నేమాలమాదిగలలోఁగాని యేమ్లేచ్ఛహూణులలోఁగాని యేడువారుగాని మగవారుగాని సద్వృత్తులున్నచోఁ బ్రాహ్మణులే యగుదురని తెగనీల్గి పల్కుచున్నారు- ఉపనయన వేదోపనిషదధ్యయన చయనాదుల నందఱు నధికృతులే యగుదురనుచున్నారు. అందుకు నిదర్శనముగఁ గారణజన్ములు నీశ్వరశక్తిసంపన్నులు సకలసిద్ధిప్రసన్నులునై పరఁగు సుగలను ఋషులను గైకొనుచున్నారు. భ్రష్టస్య కావాగతిః = యన్నట్లు మతమనీషామానభ్రష్టులగు నీ మానవనికృష్టు లేగతియు నందఁజాలక పామరులనుఁ జెఱచి పండితంమన్యులై విఱ్ఱవీగుచున్నారు. కట్టా కలిపురుష కుత్సితప్రచర్యము! సజాతీయ విజాతీయ స్వగతభేదశూన్యమని పూర్ణత్వమున నిర్గుణపరబ్రహ్మమునఁ జెప్పఁబడియున్నది. కాని సృష్టిలో లేదుగదా! సజాతీయ భేదములు విజాతీయ భేదములు స్వగతభేదములు ననాదిగా సృష్టినుండియే యేర్పడియున్నదనుట రూఢమైయున్నది. అయిన భరతఖండమున మాత్రమే యీజాతివిభేదము గాని ఖండాంతరముల లేదుగదా. కావున వృత్తిబట్టి యీజాతిభిన్నత కల్పితమైనదే. యని మతియొకయనువాదము నారంభింతురు. ద్వీపాంతరఖండాంతరవాసులలోఁగూడఁ గొన్ని భేదములు లేకపోలేదు. విదేశీయులీదేశమున సంతానవంతులైన నాపుట్టినవారు వేఱుగాఁ బరిగణింపఁబడుచున్నవారే కాని సమత్వమునఁ జూచుటలేదు. అదిగాక విదేశములఁబలుమార్పులు తమంతటఁ దామే యప్పుడప్పుడు పలుమాఱు చేసికొనుచుందురు. గాని యీదేశమున నట్టిమార్పులు కల్పితములుగాక జాతివివక్ష సృష్ట్యాదిగ నొక్కతీరున నిర్ణయింపఁబడియున్నది. బుద్ధిశూన్యులు తమ యల్పాల్పజ్ఞానలవముచే దానిం దొలఁగింప యత్నించుచున్నను బరిణామకల్పనల నూహించుచున్నను నెన్నటికిఁ గొనసాగనేరవు. ఈదేశమునఁ బరమేశనిర్దేశముచేతనే జాతులు సర్గాదినుండి నెలకొలుపఁబడియున్నవి. కావునఁ గాపురుషమానవాల్పజంతువులు వానిని బోకార్పశక్తులగుదురా? ఒక్కొక్క నూతనపరిణతి న్నిర్మించి యపరస్రష్టలని మహాకార్యనిర్వాహకులని కీర్తిగౌరవముల నందఁజాలరు. శాపము - కపిచేష్టలు - తెత్తిసేఁతలు. రోఁతవ్రాఁతలుగనే యేర్పడుచున్నవి. ఈపిచ్చిపెద్దమ్మ పుత్రులు చేత వ్రాతగాని చెడుచర్యలఁ జేయుచు నెద్దియు సఫలముగాక కట్టకడకు నిందు నందు నంతట భ్రమందు

చున్నారు. ఈదేశమున జాతివిభేదంబు పరమేశ్వరనిర్దిష్టం బెట్లులయ్యె. విదేశముల నేల కాకపోయె. సర్వసముఁడగు నీశ్వరుఁడ ట్లేల చేయును. ఇత్యాదిప్రశ్నములు వేయుదురు. అప్పటి కేమో మహాబుద్ధిమంతులైనట్లు భావించుకొందురు కాఁబోలు. అయిన సర్వసమత్వమో, యసర్వసమత్వమో, సృష్టియే యతివిచిత్రముగను ననంత భేదభావ సమన్వితముగను వివిధవస్తుప్రాణిగుణరచనాసముపేతముగను నగణితనామాకారక్రియా సంయుతముగను నెందుకుఁ గానఁబడుచున్నది? దేశకాలపాత్రిపద్ధతులు వానికిఁ దగిన వేషభాషాభూషాచారములు నీచోచ్చకులకార్యగుణరూపవికార, ప్రకారములును వేఱువేఱుగ నపారముగఁ గనఁబడుచునే యున్నవిగదా! ఇదియునుంగాక యేయేదేశమునకు నేయేకాలమునకు నుచితరీతి శీతోష్ణపరిస్థితులు/నాహారవిహార వ్యవహారములు వర్ణవ్యత్యాసములు నాచారగుణకర్మప్రచారములు నేలాగున నుండ వలయునో యాలాగుననే యుండుఁగాక. సృష్టిలోనిప్రకృతివైచిత్ర్యమును మాన్పుటకు సాధ్యమా. ఎల్లవిషయములఁ బరదేశీయులవలె నీదేశీయు లున్నవారలా? ఏతద్దేశీయులపగిదిఁ దద్దేశీయు లున్నవారలా? సకలచరాచరములయందును సజాతి విజాతి సజాతీయులు విజాతీయులు సజాతీయములు విజాతీయములు గలవు. స్వదేశ విదేశములయందే యొక్కొక్క ప్రదేశమున నొక్కొక్కరీతిని భూతభౌతిక భేదభావనలు వస్తుదృష్టియందలి నానావిధవిభాగములు నున్నవి- అవి తీసివైచుటకు నుంచుటకు నేనాటికి వీలుపడదు. ఆదేశముచొప్పున నీదేశములేదు. ఈదేశమువలె నాదేశములేదు. ఈదేశమునందలి యీ జాతి నీతి కుల గోత్ర సూత్రాది నియతియే ద్వీపాంతర ఖండాంతర దేశాంతరములకంటె నీభారతమాతకుఁ బరిమితిలేని పరమోన్నతి నిచ్చుచున్నది. అది విచ్ఛిన్నమగుటకుఁ దగుహేతువులు దాపరించుటం జేసియే దేశమునకున్న సౌభాగ్యము సర్వోత్తమత్వము శిథిలము కాఁజొచ్చినది. జాతినియమముచేతనే భారతీయ సుభగతోన్నతత్వము లుచ్ఛిన్నములయ్యెడివని యిప్పటి మూర్ఖమానవ ద్విపాదపశు మతమైయున్నది. పశుత్వము దానికిఁదోడు మూర్ఖత్వము రెండుఁ గలిసిన సమాధాన మొందునా? ద్వంద్వరోగము సంధించిన మందుపయోగించునా? పశువులకుఁ బాదపంబులకుంబలె జాతి స్వతస్సిద్ధమే యని మనువు పలికినవాఁడు. అట్లులే శ్రుతియుం జెప్పుచున్నది. శ్రుతిస్మృతులలోని యర్థమే పురాణేతిహాసములుం దెల్పుచున్నవి. అవి బ్రాహ్మణులే వ్రాసికొనిరని యొక కుయుక్తిఁ దీతురు. మహారాజశాసనములు రాజునకుమాత్రమే మేలుఘటించునవియా? ప్రజాహితకరములు గావు కాఁబోలు. ఆశతోఁ దమయాధిక్యమును వెలిపుచ్చి గౌరవప్రతిష్ఠాసంపాదనమునకు వేదాధ్యయనా ద్యధికారమును దాచుటకును దగిన పన్నుగడ లవియందురు. కాని అయ్యది హేతుగర్భముగ నున్నదా? యుక్తియుక్తమగునా! సత్యార్థపరీక్షకమౌనా? యెప్పటికైన నిత్యముగ నిలుచునా? వావివరుసలు తలక్రిందులగుట శక్యేతరముగదా! స్వామ్యమాత్య సేనానిభృత్యాధికారములు సనాతనములుగ నున్నవిగదా! జగజ్జాలమునఁ బ్రాణిసమూహమంతయు నేకవిధగుణకర్మవృత్తిమంత మగునా! పృథగ్గుణ కర్మవృత్తిమంతమై భిన్నభిన్నజాతిమై యుండు

నట్టులే విభజింపఁబడియున్నది. గుణకర్మములు స్వభావజన్యములే. వారి వారి కర్హములైన పనులనే వారు వారు చేయవలయుననుట చిరంతనమైనవిధిక్రమము-తప్పి నడచుట పశుత్వమే. శరీరమునకు శిరము కరము లూరువులుఁ జరణములు నేయే ప్రదేశమున నున్నవో యే యే క్రియల సల్పుచున్నవో యెబ్భంగిఁ బరస్పర సహకృతములై యున్నవో అలాగుననే యుండవలె. అప్పనులనే చేయవలెఁగదా! ఇది సుప్రసిద్ధమేగదా! పైనుండునది క్రిందికి క్రిందనున్నది పైకి నడుమనుండునది భుజముల పైన భుజములు నడుమను నుండుటకు వలనుపడునా? వ్యత్యస్తముగ వానిప్రవృత్తి జరుగునా? అదెట్లు పొసఁగదో, అట్లే యీదేశమునకు నియతమగు వర్ణచతుష్టయము. (జాతి) (బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులు) తల, చేతులు, తొడలు, కాళ్ళుగా నున్నవి. గనుక నొకజాతిగావించుకార్యము నింకొకజాతి గావించినచో నట్లే పొసగదు-శరీరమున కెల్లయంగములు నేలాగున ముఖ్యములో. దేశమునకు నాలాగే యన్నిజాతులుఁ బ్రధానములు. వివేకవంతులు తమ జాతిధర్మము కష్టమని నీచమని యెంచరు. జాతి నిమ్నమైనను తద్ధర్మముమాత్రము నీచము కాదు. దానిని వదలి మఱియొకరి ధర్మము నాశ్రయించువాఁ డుభయతో భ్రష్టుఁడు. భ్రష్టులు హెచ్చినకొలది దేశము హీనస్థితికి వచ్చుచున్నది. నితరాం దుర్గతికిఁ దిగుచున్నది. చచ్చినట్టులున్నది. యిట్టిదే ధర్మేతరము. అధర్మమనునది యెక్కడనో లేదు. యిదెక్కుడగుకొలది వివిధవ్యాధులాధులు బాధలు కలవులుఁ జుట్టుకొని వేధించుచున్నవి. అంగవైకల్యము నకాలమరణము, వికృతాకారములు, విపరీత స్వరూపములు నావిర్భవించుచున్నవి. "ధర్మేనష్టే కులం కృత్స్నమధర్మోఽభిభవత్యుత" అని గీత సల్కుచున్నది. ఇట్లుండగా నిప్పటివార లధర్మాభివర్ధకత్వమే ధర్మాభివృద్ధియనుచున్నారు. పరకీయధర్మము భయావహమనియు స్వకీయధర్మంబున మరణంబును శుభావహమే యనియు నితరధర్మము మంచిదైనను దానికన్న స్వధర్మము గుణహీనమైనను శ్రేయస్కరమేయనియు గీతాచార్యుడు బోధించియున్నాడు. పరమేశుఁ డీదేశము ననుసరించి దేశకాలస్థితిగతులఁ బట్టి యాయా ప్రదేశముల కనుకూలముగ యోగ్యము భోగ్యము నగునట్టి నీతిమతాచారనియతి ద్యోతకమనం జనునదే జాతి- అయ్యది యొకదేశమున జనించి యొకవిధమైన విహితపద్ధతిఁగలదై యున్నది. సామాన్యవిధిం జేరినది" విశేషవిధిలోనిది గాదు. "జాతి ర్జాతంచ సామాన్యమని యమరము, జాయతే అనయా సుఖం జాతిః" అని దానికి వ్యాఖ్యయున్నది. అది గాక జాతి స్సామాన్యజన్మనోః జాయతే భిన్నే,ష్వభిన్నాభిధానప్రత్యయా వనయేతి జాతిః అని యున్నది. కావున జన్మతస్సిద్ధమైయున్నజాతి నడుమ వృత్తిగుణక్రియాప్రక్రియలవలన వచ్చునదిగాదు. తెచ్చుకొనునది కాదు. నడుమఁ బోవునది కాదు. అందఱు బ్రాహ్మణులే కావలెనని కొందఱు మఱికొంద ఱందఱు క్షత్రియులేకావలెననియు నందురు. ఈ మందమతుల నుందలించు మందభాగ్యుఁ డెవఁడో, అందఱు మహారాజులేయగుదురో,అందఱుఁ దంద్రులేయగుదురో,భుజములు తొడలుపాదములుమాఱి తలలే యగునో, లేక తలలు బాహువులు తొడలుగాఁ గాళ్ళుగా మాఱిపోవునో, విలోమము

లనులోమములగుటయు ననులోమములు విలోమములగుటయు విజాతి సజాతియగుటయు సజాతి విజాతియగుటయుఁ దమంతటఁ దామె యేర్పఱచుకొనుచున్నవారు. ఇట్టి కలిమలినమనముగల మానవులను పేరుమాత్రము గల మానవాళినుల మాహాత్మ్యమునకు మూలమున్నదా ! పూర్వజన్మపుణ్యపరిపక్వమునఁగాని, లేక పూర్వజన్మమున నుత్తమజాతిసంజాతులయ్యు నేదో యొకవిరుద్ధవాసనావశతచేతఁగాని బ్రాహ్మణేతరులలో భక్తశ్రేసరులు జ్ఞానసిద్ధులు యోగసిద్ధులుగా నున్నవా రుండవచ్చును- ఆ యాజాతులలో వా రుత్తములు కావచ్చును- ఉత్తమలోకములఁ బొందవచ్చును. ఉత్కృష్టజన్మముల నెత్తవచ్చును. పారమార్థికబుద్ధిచే నట్టివారి కుచితరీతి మర్యాద చేయవచ్చును. సాధుత్వమాపాదింపవచ్చునుఁగాని వారు బ్రాహ్మణులని చెప్పఁబడరు. నలరాజ జనకరాజ ధర్మరాజ పరీక్షిజ్జనమేజయరాజులును భీష్మప్రముఖులును విదురధర్మవ్యాధతులాధారాదులును నెందఱో కలరుగదా! వీరికంటే ధార్మికాగ్రేసరులు భాగవతోత్తములు యోగసిద్ధులు జ్ఞానసిద్ధులుఁ గాలత్రయమునందు నుండరనియే చెప్పవచ్చు. అట్టివారు సైతము బ్రాహ్మణశబ్దవాచ్యులుగా లేదు. మఱియు రామకృష్ణాదీశ్వరావతారములుగూడ బ్రాహ్మణాభిధానము నందలేదు. ఇంతకన్న విశిష్టవ్యక్తులెమిగలవు. దానివలన సుశీల సుగుణ సుకర్మ సువృత్తి భక్తి యోగజ్ఞానాదులచే బ్రాహ్మణేతరులకుఁ బ్రాహ్మణ్యము రానేరదని వేరె చెప్పనక్కఱయుండదు. దుర్వృత్తి దుర్గుణ దుష్కర్మములచే వర్తించు వాఁడు దుర్బ్రాహ్మణుఁ డనఁబరఁగునే కాని బ్రాహ్మణేతరుడుగా నెంచఁబడఁడు. అట్లే యుత్తమగుణవృత్తులచేఁ బ్రాహ్మణేతరు లెంతటిగొప్పవారైనను సత్క్షత్రియులు సద్వైశ్యులు సచ్ఛూద్రులుగఁ దలఁపఁబడువారలే గాని బ్రాహ్మణులు గారు. కావునఁ బుట్టుకతోడనే జాతి సిద్ధమైయున్నది. సాధ్యపక్షమునఁ జేరునది కాదు- గరుడుఁడు దుర్బ్రాహ్మణుని గబళించి వెడలఁగ్రక్కుటయు శంబుకుని తాపసత్వము చెల్లక విప్రబాలకుల యకాలమరణ కారణమగుటయుఁ బ్రత్యవాయము లేక శ్రీరామచంద్రుఁడు వానిని వధించుటయు నెన్నివత్సరములో తపముసల్పినను బ్రాహ్మణత్వము సాధ్యముగాక మతంగుఁడు మరణించుటయు సుమతి యను వాఁడును దృఢమతియను శూద్రుఁడును నానానీచయోనులఁ బుట్టుటయు నరకానుభవము సేయుటయు మున్నగాఁగల యితివృత్తముల రామాయణ భారతేతిహాసములు స్కాందపురాణము మొదలగునవి యీయర్థమునే ఖండితముగ నను వదించుచున్నవి. మఱి వీరేల బ్రాహ్మణులు కాకపోయిరో. ఇట్టివి స్వార్థైకపరుల పాత్రవ్రాతలుగాఁ దలంచు చేత వ్రాఁత గాని వారి కూఁతలు కోఁతలు పీతలు బందు బూతులు భూతులే యగుఁ గాక. వీరి దుర్మతికి నిపాతకులకు సంభవించు నవమతికి నీకలిదోషదూషితుల దుర్గతికిఁ దౌష్ట్యధురంధర ప్రబంధరచయితలగువారి నరకానుభూతికిని మితియున్నదా ? సంకరాచరితమునకు లోకవంచనకు

మీరఁగలదా ? ఈ కలియందలి కాపురుషుల కుచేష్టలు కుమతములు కుయుక్తులు కుత్సితగుణములు కుహకములు కుమతులు కుభారమును వృద్ధిపఱచి కూడనివాని గూర్చి కుపథులఁ జేర్చి కుపితులుగ మార్చి యధఃకూపములఁ గూల్చుచున్నవి. మనమహర్షులు పామరులా ? స్వార్థపరులా ? మతిమాలిన వార్షహీన మూర్ఖులమాటలు గావా యివి. శూద్రకమలాకర వైశ్యకమలాకర ప్రభృతి గ్రంథములు వారివారి కిహపరశ్రేయస్సంధాయక ధర్మాచరణాభిధాయకములై యున్నవే - అవెల్ల శ్రుతి స్మృతిపురాణేతిహాసాంతర్గత వాక్యపూరితములే యౌనుగదా. మహర్షుల వదనారవిందనిస్సృతామందామోఘానర్ఘ మరందము విషమనుకొను అంధులకు మందులకుఁగల జాడ్యమునకు మేరయున్నే. బహురోగ సంకలితుఁడై చావనున్నవాని కేయౌషధముఁ గాఁబట్టకుండుట సహజమే శరీరధారికి మస్తకబాహూరుపదములు సమతచేతను నన్యోన్యసహాయమర్యాదాపురస్సరతచేతను నొద్దికచేతను సన్నద్ధములవలెఁ బ్రవర్తించుట యొగ్గా ? ఐకమత్యశబ్దమందలి భావార్థముం ద్యజించి, మాలమాదిగలఁ గలయుట లగ్గా ? ఆర్యసంతతివారఁట, యనార్యసంతతివారఁట. విద్యా పాండిత్య శీల సుగుణ సుకర్మములుగలవార లెల్లరు నార్యులఁట- తదితరులెల్ల రనార్యులఁట. నూతనముగ జాతియనునది వచ్చినదఁట. జాతిభిన్నత్వము నాశము గావలసినదేయఁట. బౌద్ధయుగము క్రీస్తుయుగము మహమ్మదీయమహాయుగము నఁట, వీరి వెంగమఁట. ఒకదాని కొకటి సంబద్ధముగ నున్నదా ? ఒకయుగమునందే యగణితయుగపరిగీతమా ? నేఁబట్టిన కుందేటికి మూఁడే కాళ్ళను ముగ్ధమనుజ దుర్విదగ్ధుల వివేకము దగ్ధమై శ్రాద్ధయోగ్యముగనే యున్నది. యుగసంజ్ఞ యెట్లువచ్చె ? శబ్దార్థముల కూడిక యెంత ? చతురశ్రమువా క్యార్థముల నెఱుఁగని పదప్రయోగమువలని ప్రయోజన మెట్టిది, వాచ్యవాచకములు నభిధాభిధేయములు శక్యరూఢ లాక్షణిక యౌగిక లక్షణములు వీని వాసనయైనఁ దెలియక ప్రేలుటా ? గోకుటా ? తమ మౌగ్ధ్యము చాలక సనాతన సురవర మునివర నరవరుల చరితముల దృష్టాంతముగఁ గైకొని సాటిఁబెట్టుకొనుచున్నవారు. నిగ్రహానుగ్రహనిపుణులు (శాపప్రసాదసమర్థులు) వీర్యవత్తమ తేజస్తపోవపుష్మంతులు, మహాసిద్ధాత్ములు, సర్వతోముఖ నిస్సమాభ్యధిక సకలకలాపాండితీశౌండులు, యుగాంతరీయులు నగు వారికి సరియగుదుమా ? మానవులకు సురోత్తములు నరోత్తములు జనించిరి. మృగముల విహగముల మహర్షుల జన్మింపఁజేసిరి. కారణశరీరులు కామరూపులు నుత్కృష్టకాలాంతరీయులుగా వారొప్పుచున్నారు. వెండియు ఋషుల దేవతల దేవతాంశసంభూతుల వీరలలో స్త్రీపురుషుల పూర్వాపరజన్మములంబట్టియు వారి సంబంధమునుబట్టియు వారి వారికిఁబుట్టిన సంతతిని గుఱించియుఁ గన్నులు పెట్టికొని గొప్పబుద్ధితో లెస్సగా విమర్శించినచో బ్రాహ్మణేతరులు బ్రాహ్మణులైనట్లు బ్రాహ్మణులు బ్రాహ్మణేతరులైనట్లు యెక్కుడను లేదని భేరీభాంకారముఁజేయ సంపూర్ణసాహసమే యుండును. బీజప్రాధాన్యమో క్షేత్రప్రాధాన్యమో యుభయప్రధానత్వమో యను నాకాంక్షయు జాతి విజాతి

సజాతివివక్షయు విపర్యయ దురాగ్రహాకృష్టయుఁ బ్రామాణ్యప్రబల పరీక్షయు సమ్యగ్విచారదూరదర్శిత్వమున న్విమర్శించు విషయవిశేషజ్ఞుల ప్రజ్ఞాప్రౌఢిమలాయివి. అనర్థములైన దురూహాపోహముల జ్ఞానహీనులు నవారతమలీమసమానసులు నధమాధమ కీటకసమానులు నతిపతితులు నగు నధునాతనకాలీన నీచాతినీచమానుషులు ఋషిప్రవర సురనరవరులతో సామ్యముఁ బెట్టుకొందురేమో పాపము. పుణ్యపురుషాగ్రగణ్యులు పురాతనులగువారు తృణకణమును మేరువుగ నొనర్పనేర్తురు. మేరువును దృణముగఁ జేయంజాలుదురు. అఘటితఘటనాపటిష్ఠమహామహిమాగరిష్ఠులు, వారివలెఁ గోటికల్పములకేని మన మౌదుమా? పోనీ వారివలె మనము పుట్టుచున్నారమా? వారివలెఁ బుట్టించుచున్నారమా? సిద్ధవరిష్ఠులు మహనీయమాననీయశ్రేష్ఠులమై వారివలె మెలఁగుచున్నారమా? ఏల నీపడుఁబాట్లు? వారుచెప్పినచొప్పున నడుచుకొనుట కధికారము నార్జించికొనినఁ గడతేరఁగలముగదా! విజాతీయ విదేశీయ విపరీత విరుద్ధవిద్యావ్యాప్తిమహాత్త్వమో లేక పోఁగాలమో, బుద్ధిశూన్యతాప్రభావమో-అనూచాన సమీచీనాచారములు వదలిరఁట- సమయానుగుణ్యముగ నీచములైన యర్వాచీనాచారములఁ గల్పించుకొని ప్రాచీనాచారములని కొట్టుకొనుచున్నారఁట. మఱియునిప్పుడుఁ గాలానుకూలముగ వానిం ద్రిప్పవలెనఁట "న్యాయేనకించి త్కపటేనకించి చ్చౌర్యేణ కించిత్ కలహేనకించి త్క్రంచిచ్చ కించిచ్చ హరంతిసర్వం" అనునట్లు సర్వాపహృతికౌశలముఁ జూపుచున్న విదేశీయులు నేర్పిన విద్దెలివి- వీరివచనములయందలి పరమవిశ్వాసమే మనవారికి నేర్పరితనము - సమస్తభూతహితరతులగు మహర్షులు జాతితత్త్వము ననుసరించి యందఱకు నౌచిత్య మనుగుణముగ దైవభక్తి ధర్మానుష్ఠానము నైహికాముష్మికశ్రేయఃప్రాప్తిసాధనముల నబాధకముగ బోధించియే యున్నవారు. ఒకరుబోధించుటేమి, జగత్సృష్టికి మొదలిడినవాఁడే పరమేశ్వరుఁడే. పుట్టుకతోడనే జాతియుఁ దద్ధర్మములు సత్కర్మమర్మములు నిర్మించినాఁడు. మహాభారతము చాలదా. "అంత్యజా అపి యేభక్తా నామజ్ఞానాధికారిణః । స్త్రీశూద్రబ్రహ్మబంధూనాం తంత్రజ్ఞానేఽధికారితా" ఇత్యాది ప్రమాణవాక్యములు చాలవా. "నజాతు కామా న్నభయా న్నలోభా ద్ధర్మంత్యజే జ్జీవితస్యాపిహేతోః । ధర్మోనిత్య స్సుఖదుఃఖేత్వనిత్యే" ఈపరమపవిత్రసూక్తి చాలదా! బుద్ధిభ్రంశమహాత్త్వముచే నవలలు ప్రహసనములు తల తోక లేని నాటికలు ముక్కుమొగములేని పత్రికలు ప్రకటించిప్రకటించి ప్రబలింపఁజేసి జాతిమతనీతినియతి న్నిహతముగావించి భారతమాతృద్రోహముసేయ సంఘసంస్కర్తల నవనాగరకుల చావు తేమిచెప్పవలెను? మహాత్మా. శంకరవిద్యారణ్యాది సర్వజ్ఞాచార్యులకైన వీరికున్న ప్రజ్ఞాబలము లేదనుకొనవలసినదే- వీరియుక్తి వారికిఁ దోఁచలేదో, వారికంటె వీరే ముందుండిరో, విద్యారణ్యులు సద్వైశ్య సచ్ఛూద్రజాతులే చెడిపోయి శూన్యమైనదని వ్రాసిరి. తెలివి దెచ్చుకొనుఁడు. పరమేశ్వరుఁడు జాతిమతాచారవృద్ధినిచ్చుగాతమని విరమించెద.

శ్రీ గోకర్ణక్షేత్రము.

ఇయ్యది బొంబాయి రాజధానిలో కార్వార్‌జిల్లా కుమటా తాలూకాలో గలదు. ఈ క్షేత్రమునకు మూడుదిక్కుల సహ్యాపర్వత మహారణ్యము పశ్చిమమున సముద్రము కలదు. ధార్వాడాజిల్లా హుబ్బలిలో రైలుదిగినయెడల నక్కడకు 108 మైళ్ళ దూరమున నీ క్షేత్రము కలదు. మోటరుబండ్లు దొరకును. ఈ క్షేత్రము సకల పురాణ ప్రసిద్ధము-బలరాముడును అర్జునుడును ఈ క్షేత్రమును సేవించి నట్లు భారత భాగవతములలో కలదు.

సృష్ట్యారంభమున బ్రహ్మదేవుని లలాటమున శివుడావిర్భవించెను ఆయనను ప్రజల సృజింపుమని బ్రహ్మ యానతిచ్చెను. అప్పుడారుద్రు డజరామరులగు ప్రజల సృజింపదలచి యన్నిటికి తపస్సు సాధనము గాన తపముచేయదలచి జలధిలో మునిగి తపము జేయుచుండెను. ఆ రుద్రుడు చిరకాలము రాకుండుటచే బ్రహ్మదేవుడు నానావిధప్రజల సృజించెను. అప్పు డశరీరవాణి రుద్రునిగూర్చి నీవేలతపంబుచేసెదవు. బ్రహ్మదేవుడు నానావిధప్రజల సృజించెనని బలికెను. అప్పు డా రుద్రుడు కోపించి బ్రహ్మచే సృజింపబడిన జగత్తును నశింపజేసెదనని కడంగెను. అపుడు భూదేవి శివుని ప్రార్థించి యనుగ్రహింపుమని వేడె ను. అప్పుడు శివుడు ప్రసన్నుడై నీకును నీయందుగల ప్రజలకును బాధకలుగకుండ గోశబ్దార్థమగు నీకర్ణమునుండి లింగరూపమున నే నావిర్భవించెదననియు ఇటుల నే నావిర్భవించిన క్షేత్రము గోకర్ణమని ఖ్యాతిజెందుననియు నీ క్షేత్రము సకలపాపక్షయకరమనియు నిక్కడ నివసించువారలకు కలిదోషములంటవనియు భూదేవికి వరములనిచ్చెను. ఇదియాది గోకర్ణేశ్వరమహిమ సకలదేవతలును తమ తమ సత్వాంశ ముల నొక దివ్యలింగమునుచేసి కైలాసమందు సదాశివునియొద్ద నుంచి యుండిరి. ఆదివ్యలింగము నారాధించి దేవతలు సకల పురుషార్థముల

నందుచుండెడివారలు-అపుడు రాక్షసులకు పరాజయము గలుగు చుం డెను. రావణాసురు డీరహస్యము నెరిగి చిరకాలము శివునిగూర్చి తప మాచరించి శివుని ప్రసన్నునిజేసి ఆ దివ్యలింగము నిమ్మని వేడెను= ఆ లింగమును నీవు తీసికొనివెళ్ళునపుడు నెక్కడను భూమియం దుంచ కుము = అటు లుంచితి వేని అక్కడనే యాలింగము నిలిచియుండునని చెప్పి యా లింగమును శివుడు రావణున కిచ్చెను. ఇంద్రాదు లీ రహ స్యము నెరిగి ఈలింగమును లంకకు పోకుండునట్లు చేయుమని విఘ్నే శ్వరుని ప్రార్థించిరి. అత డీయకొనెను. రావణునకు సకాలసంధ్యా నియమము కలదు. గోకర్ణ క్షేత్రప్రాంతమున సంధ్యాకాలమాయెను. అప్పుడు విఘ్నేశ్వరుడు బ్రహ్మచారి వేషముతో రావణునకు కనుబడెను. రావణుడు నీ వీ లింగమును ధరింపుము నేను సంధ్యావందనము చేసి వచ్చి మరల దీని తీసికొందునని యా కపటవటువును వేడెను. నేను దీనిని భరింపజాలను, ఐనను నీవు గోరితివి గనుక ధరించెదను. నేను ముమ్మారు పిలచినను నీవు రానియెడల నే నీ లింగము భూమియందుంచి వెళ్ళుదును. అని విఘ్నేశ్వరుడనెను. దాని నంగీకరించి రావణుడు గజాననునకిచ్చెను. ఆయన వచ్చుటకు పూర్వమే ముమ్మారు పిలచి యాలింగమును గజాననుడు అక్కడనేయుంచెను. అప్పుడు రావణుడు వచ్చి యాలింగమును పెల్లుకయత్నించెను. గిరినదీనగరసముద్రమండిత మగు భూమండలమంతయు గదలెను గాని యా లింగము చలించదాయెను. నిరాశుడై రావణు డేగెను. అంతట గజాననునకు శివుడు ప్రత్య క్షమై ఈ గోకర్ణ క్షేత్రము సకల పాపహారమనియు యీలింగదర్శనము సకల పురుషార్థప్రదమనియు వర మొసంగెను. ఆలింగము ఖర్జూర బీజమంత చిన్నదిగా నుండును. ఈ లింగమునకు మహాబలేశ్వరుడని యన్వర్థనామము, ఈయది గోకర్ణ క్షేత్ర ప్రధానదైవము. కోటి తీర్థ మను నొక విశాలపుష్కరిణి కలదు. ఇయ్యది సకలతీర్థమయము,

తామ్రిగారి, దుర్గా, భద్రకాళ్యాది శక్త్యాలయములును చింతామణి గణపత్యాది విఘ్నేశ్వరాలయములును గాయత్రీ సావిత్రీ సరస్వత్యాది తీర్థములును శంకరనారాయణాది విష్ణ్వాలయములును తత్తద్దేవదానవ మహర్షి ప్రతిష్ఠిత శివాలయము లా క్షేత్రమున గలవు. రమారమి ఐదువందల బ్రాహ్మణ గృహములు గలవు. వేదశాస్త్రాభ్యాసము లేని బ్రాహ్మణుడా యూరనే లేడని చెప్పవచ్చును. నూర్గురు ఋగ్వేదాధ్యాపకులును ౧౦౦ యజుర్వేదాధ్యాపకులును ఏబదిమంది శ్రౌత విద్వాంసులును పదిమంది శాస్త్రజ్ఞులును సమర్థులు ఇప్పటికిని గలరు. వీరందరు కర్ణాటక బ్రాహ్మణులు-ఈ యూరి కన్యను మరియొకయూరి కిచ్చుటగాని మరియొక యూరినుండి కన్యను తెచ్చుకొనుటగాని నేటివరకు నీ యూరి బ్రాహ్మణులలో నిట్టి యాచారము లేదట. కుటుంబములు జనసమృద్ధములుగా నున్నవి. నేను నివసించిన గాయత్రీ మహాబల భట్టు అను నొక బ్రాహ్మణునియింట నవి భక్తకుటుంబము జనసంఖ్య ౬౦ మంది. ఆయూర విధవలసంఖ్య యతిస్వల్పము-వీరందరు మంచి శిష్టాచారముగలవారలు ముండితముండులుగాని లుంఛితకేశులుగాని గుర్రము జూలువారుగాని బ్రాహ్మణులలో నాయూర గానరారు. వేదపాఠశాలలు ౩ ను శాస్త్రపాఠశాలలు ౨ ను ఆయూర గలవు. స్త్రీలలో ఐదు సంవత్సరములు మించిన పిల్లలు సయితము చీరెలు కట్టువారేగాని పరికిణీలు కట్టువారు చొక్కాలు తొడుగువారు నాయూర లేరు. విస్తీర్ణమగు రక్తకుంకుమతిలకముల నిటలములందు ధరించు సువాసినులు నూర్లసంఖ్యకు మించియుందురు. కనుబొమలందు మాత్రము సన్నని చుక్కబొట్టుగలిగి శూన్యలలాటలగు ముత్తైదువలా యూర గనుపించ లేదు. స్త్రీలును పురుషులును సనాతనధర్మపరాయణులు-వేయేల. వెనుక యుగములలో మన భరతఖండమున బ్రా

హ్మణు లెట్టులుండెడివారలో యీ సంగతిజూడగోరిన యెడల గోకర్ణ క్షేత్రమే యందుకు నిదర్శనము. శ్లో॥ సదా కృతయుగంహ్యత్ర సదా చైవోత్తరాయణం॥ అని యీ క్షేత్రమాహాత్మ్యమున నుండు వచనమునకును ఇప్పటి యనుభవమునకును సరిపడియున్నది. ఆంగ్లేయ పాఠశాల యీ యూర లేదు. దీనికి కారణము రాజవిద్యయందా గ్రామస్థుల కభిలాష లేదు. శ్లో॥ కోటితీర్థం వియద్గంగా విశ్వేశోయం మహాబలః, తేన కాశీసమంక్షేత్రంసాగరస్తు విశిష్యతే॥ అని యీక్షేత్ర మాహాత్మ్యమున గలదు. కాశికంటె నీక్షేత్ర మధికమని దీని భావము. వీరి ప్రాచీన సదాచారము మారకుండుటకు ముఖ్యకారణము మరి యొకటి గలదు. రైలుకు 108 మైళ్లదూరములో నుండుటయు రాజకీయకళాశాలలు గాని రాజకీయోద్యోగశాలలు గాని యీ యూర నుండకపోవుటయే ముఖ్యహేతువు. అయిదుగురాహితాగ్ను లాక్షేత్రమున గలరు. వారందరు శ్రద్ధాభక్తులతో నగ్నిహోత్రానుష్ఠానము చేయుచుందురు. వైశ్వదేవపరులు శతాధికులుగలరు. ఈ బ్రాహ్మణులకు తగుమాత్రము స్థిరవసతులుగలవు. యాత్రిక సత్కారముగూడ జీవికగా నుండును. కాశ్యాదులు మహాపుణ్యస్థలములే యైనను సంగదోషముచే కొంతమార్పు చెందిన వనకతీరదు. అన్వయవ్యతిరేకములచే సంగదోషమే సర్వానర్థదాయకమనుటకు సంశయములేదు. శ్రద్ధాభక్తులుగల సనాతనధర్మాభిమానులు గోకర్ణ క్షేత్రమును సేవించి కృతార్థులగుదురుగాక. నేనును చిరకాలమునుండి దీని మహిమను విని దర్శింపగోరి ఈ సంవత్సరము శివరాత్రికి యీ క్షేత్రమునకు వెళ్ళి యక్కడ విశేషముల గాంచితిని. క్షేత్రమాహాత్మ్యము జదివితిని గాన శ్లో॥ ఏకస్స్వాదు నభుంజీత యను న్యాయముచే నీ వ్యాసము ప్రకటించితిని. ఇందతిశయోక్తి యేమియు లేదు.

కన్యావరశుల్కములు

ప్రపంచమునందలి యన్ని దేశములకంటె సర్వవిషయములం దగ్రేసరత్వము వహించిన మన హిందూదేశమును దిగమ్రింగివేయు చున్న కన్యావరశుల్కము లను మహాపిశాచములు మనల బాధించు చున్నవి. కన్యావరశుల్కములు శాస్త్రవిరుద్ధ మగుటయె గాక దేశానర్థ ముల నెంపొందించుచున్నవి.

మనుష్యుడు తన కుటుంబపోషణకై యెట్టిహీనవృత్తినైన, నవ లంబించి ధనము సంపాదించి దారపుత్రాదులను పోషించుకొనవచ్చును. కాని తానుకన్న బిడ్డల నమ్ముకొని యాధనమువలన జీవన మొనరిం చుటకన్న పాపకృత్యము వేరొండు లేదని చెప్పక తప్పదు. కన్యావిక్రే తకును గోమాంసము నమ్ము కటికివానికిని భేద మించుకైన లేదని ధర్మశాస్త్రములు ఘోషించుచున్నవి. కటికివానికైన నొకప్పుడు కరుణ యుండును గాని కన్యావిక్రేతల కిసుమంతయైన దయయుండ దని వారి కృత్యములవలన తేటతెల్ల మగుచున్నది. ఆడుబిడ్డలు కలిగినది మొదలు తద్విక్రయమూలమున తామైశ్వర్యవంతుల మగుదుమను పేరాశతో వారినిపెంచి వారికొక్కొక్కయేడు పైబడుకొలది తమకింకొక వందరూ పాయ లధికము లభింపగల వను మహానందములో మునిగి తాము కోరి నంత ధన మొసంగు వరుని నిమిత్తమై వేచియుందురు.

ధనహీనతచేతనో, అవయవలోపములవలననో, శరీరము రోగ పీడిత మగుటవలననో, యెచ్చట ప్రయత్నించిన తనకు కన్య నిచ్చు వారు లేక తనకుండు అల్పమాన్యమునో, యింటినో యమ్ముకొని వివా హమాడవలయునని, వివాహమైన తరువాత భార్యాభర్తలు యేదేశ మునసైన జీవింపవచ్చు నని నిశ్చయించుకొని వచ్చిన బ్రహ్మచారికిగాని లేక యిదివర కిరువురు ముగ్గురు భార్యల వియోగము పొంది వార్ధక దశయందు తనకు గంజియైన కాచిపోయు దిక్కులేక బాధపడుచున్న సామాన్యధనముగల, లేక, సంపన్నుడగువృద్ధుడుగాని వచ్చి పిల్లను

బేరమాడి తుదకు తాము కోరిన ధనం బిచ్చెద నన్నంత మాత్రమున తృప్తిచెందెదరు.

ఈశ్వరానుగ్రహముచే ప్రస్తుతము మన సోదరీమణులు విద్యాగంధము విలువ నెరింగి వివేకార్జనమొనర్చి కన్యాశుల్క ఘోరవ్యాఘ్రిదంష్ట్రామధ్యంబున చిక్కువడుటచే తమ కాసన్న మగు కడగండ్ల పూర్తిగ నెరింగి దారుణవిపత్సముద్రము నెట్లోని దాటిరి. దేశమాత శోకము కొంతవరకు దీరినది. భారతకన్యల బాములు నగపాలు పటాపంచలైనవి ! పడినకష్ట మిసుమంత ఫలించినదికదా యని భారతీయోన్నత్యకాంక్షుల మనముల యాందోళన మించుక యణగినది.

అయ్యో ! ఏమిది ! ఒకదాని వెనుక నొకటియా ? అలలనుండి తరంగములకా? చిట్టడవినుండి చోరసర్పాదిదుష్టసంచయసమన్విత ఘోరకానన మధ్యమునకా ? పాపము ! భారతబాలికల కింకెక్కడి శాంతి? ఇంకెక్కడి సౌఖ్యము ? కన్యాశుల్కపు కడగండ్లదాటి గట్టెక్కితిమి గదా యని కొంచెము సంతసించుచుండ, కటకటా ! కాలమహిమలో కలిపురుషు డేకమై కసుగందుల గంగముంప నెంచి విషజ్వాలావృతమగు వరశుల్క దావానలదారుణప్రయోగము కావించి తరుణీసంఘుసౌఖ్యము తుదముట్టింప తలంచెగా ? మగువలు మనస్ఫూర్తిగ గోరిన వారల మగలగ బడయలేక కుంగునటు లొనర్చిన దీవరశుల్కదావానలమే గదా ? కడుపారగాంచి యల్లారుముద్దుగా పెంచిన యనుంగుతనయలకు తగువరుల గూర్చ నియ్యక దుఃఖాబ్ధి నిమగ్నుల జేయున దీవరశుల్కదావానలమేగదా ! రానున్న కోడలికొంప ఘనమైనది కాదని గుసగుసలాడజేసి కార్యాటంకము నొనర్చున దీవరశుల్కదావానలమేగదా ! కట్టా ! ఈడుజోడు లేని ముడు లెన్నిబడుచున్నవో ! పతిమోహమే లేని పరిణయము లెన్నిజరుగుచున్నవో ! గంగబడియెన్ని ఘనప్రాణములు ఘుడియలమీద గగనమున కేగుచున్నవో ! లెక్కింపనెవరి తరము ?

ఓహాపిష్టిధనమా ! నీవలన మానవసమూహములకే గాక దేశమునకు గూడ అనేకవిధముల హానికలుగుచుండెను. ఎట్టిసుగుణసంపన్నునకైన నీగాలిసోకినచో దుష్టుడగు నని చెప్పుట కెంతమాత్రముశంక లేదు. మానవులు ధనాశాపీడితు లగుటచే శాస్త్రవిరుద్ధముగ తమ పుత్రుల నమ్మి యశస్సును గోలుపోవుటయేగాక పుత్రిక నిచ్చువానిని గూడ నిర్మూలించుచుండిరి. సాధారణముగా గృహాధిపతులు తమ పుత్రికలకు పరిణయ మొనర్ప తలంచుకొన్నచో మున్ముందు వరశుల్కనిమిత్తమై పిత్రార్జితమైన కొంపనో, భూమినో, అమ్మవలసివచ్చుచుండెను. అట్లు సమర్పించక నిరీక్షించుచున్నయెడల తమ పుత్రికలు వివాహమునకు పూర్వమే పుష్పవతు లగుదు రను భయముచే వేలకువేలు ధనం బొసగుచుండిరి. పాణిగ్రహణమైన మరిరోజునుండియు యిరుపార్శ్వముల వారికిని తిన తిండియు, కట్టుటకుబట్టయు, నిలువ నీడయు లేక పరితపించుచున్నారు.

కాన నో భారతసోదరులారా ! ఇకనైన మేలుకొని యీవరశుల్క మను ప్రత్యక్షపిశాచమును పారదోలుడు. దుఃఖభరితమైయున్న భారతమాత మనస్సునకు శాంతినొసంగుడు ! ధనాశాపీడితులుగాక, సవినయముగ మెలగి సుఖజీవనులుగండు! మాతకోరిక యిదియే యని మువ్మాటికి నమ్ముడు ! కొమరితల కుశలము లరయుడు ! భారతీయౌన్నత్యమున కిది యొకబాట యనిభావమున తలంపుడు ! ఇదియే మాకోర్కె ! ఇదియే మాయాశయము ! యింతకన్న వ్రాయ నేల ?

తెలుఁగు బాస.

మహాశయులారా !

నానాఁటి కెట్టిసితి మన తెలుఁగుబాసకుఁ దటస్థించెను ! తలంచిన నెట్టి కటికరాగుండె గలవానికి నైనను వగపుజనింపక మానదు.

పెడదారిఁ ద్రొక్కువారు క్రమక్రమంబున వృద్ధిపొందసాగిరి. న్యాయమునకుఁ గాలము కాదన్న నానుడి యిప్పట్టునఁ దప్పనిదగుచున్నయది. ఎందఱో మహానుభావులు మన భాషను పోషించిరి. దేశభాషలందుఁ దెనుఁగులెస్సయని మహారాజులచేతఁ బొగడ్తగన్న యీభాష, 'రోటికొక్కపాట నోటికొక్కమాట' యన్నక్రియ నెవ్వ రెట్టులాగిన నట్టు దిరుగుచున్నయది. భాషాదేవి నిలుకడలేక 'త్రిశంకుస్వర్గము' నవలంబింపవలసిన స్థితియేర్పడినదే తనగతియని కంటఁదడివెట్టుకొనుచున్నయది. ఆ తెలుఁగమ్మదీనోక్తు లాలించువా రెవ్వరుగలరు? ఎవరికివారు తమ తమ కార్యములందుఁబడి మునుఁగుచున్నవారే కాని స్వచ్ఛమై నిర్దుష్టయగు భాషాదేవివంకఁ దిలకించి యీ జగజ్జననిచేయు హితోక్తులను మొఱ్ఱలను నాలింపకున్నవారు. ఆతల్లి యెటనుండి నన్నయ తిక్కన యెఱ్ఱాప్రగడలను, బమ్మెరపోతన శ్రీనాథాది మహామహులను మరలఁ బుడమికిఁ దేఁగలదు? వారి గ్రంథరాజంబులను లోకమున నిలిపి యిప్పగిది చనిన నిహపరసుఖంబులకుఁ జక్కని మార్గమని త్రోవ జూపినను నయ్యది కఠినమై కర్కశమయిన పథంబనియే వారు నటు నడువకున్నవారు- ఎవరికి వారే పెద్దలయిరి. 'తాఁబట్టిన కుందేటి మూఁడే కాళ్ళన్నట్లు తమ మార్గమే మార్గము. క్రొత్తక్రొత్త వ్యాకరణంబులు బయలుదేరుచున్నవి. సులభములగు భాషాసంప్రదాయములు రంగమునకువచ్చుచున్నవి. కాని యివి యన్నియు గోదుబాసన నేర్పఁబూనుటకుఁ దగినవి యనఁదగుచున్నవి. ఈ గోదుబాసచే భాషజనని మిగులదీనాననయై కంటఁ దడివెట్టి తన్మార్గదర్శకులను, ప్రాచీమతావలంబులగు పెద్దలనుగాంచి తండ్రులారా! వినుఁడు నాదు హితోక్తులనని యెంతయు బుజ్జగించు చున్నది. ఈ హితోక్తులే 'ఆంధసాహిత్య పరిషత్సభా సందర్భమున శ్రీ త్రిపురాన వేంకటసూర్యప్రసారావుగారు ప్రకటించిరి. వానినే కొన్ని 'ఆంధ్రపత్రికా ముఖంబు

వాంధ్రలోకంబు గాంచియేయుండును. చర్వితచర్వణ న్యాయంబున నవ్వాని నిం దుదాహరించెద.

" ఆ॥ వత్స రామమూర్తి, వాత్సల్యమునఁ గొన్ని పలుకు లిపుడు చెప్పవలెను నీకు
నాదుహితమితోక్తు లాదరింపగదన్న యొగ్గు దొలఁగి నీకు లగ్గు గలుగు.
ఆ॥ దిడుగు రామమూర్తి పిడుగు గ్రాంథికభాష కంచుఁ బేరు వడితి వాంధ్రజగతిఁ
మిడుగు వైన నేమి గొడుగ వైతివి గాదె పలురకముల జగతిఁ బ్రజలు నాకు.
క॥ పిడుగ వయి చెఱుపఁగలవే గొడు వగుచును మనుపఁగలవె కొడుకులలో నా
అడిపోరు వెట్టి నన్నుం బడదిట్టుట న్యాయ మగునె పట్టీ నీకున్.
క॥ పామర జనసౌలభ్యము నీమనమునఁ గోరి నన్ను నిఖిలజనములో
ధామృతమునఁ, దేల్చెద నని యీమతముం గొంటి నీదుహృదయ మెఱుఁగుదున్.
ఆ॥ ఏట్బ్రదోరమతంబు హిత మగునే నీకు నాదికవులమతమె యహిత మగునె
యొకటి సేయఁ బోయి యొకటి సేసెదు నన్నుఁ గోదుబాసఁ జేయకుము కుమార!
క॥ భల్లూకపుఁబట్టు నీకే చెల్లున్ నా సేవ నీవు చేసినటులు ని
న్నొల్లనివారలు సేయరు చెల్లరె యరులైన మెచ్చఁ జెల్లదె నిన్నున్.
సీ॥ ఆంధ్రభాషాదేవి నగుబాటు నద్దమై మించుభారతము గాలించి చూచి
నన్నయ్యయాది యీనాఁటిదాఁక సమస్త కవులు వాడినప్రయోగము లెఱింగి
లాక్షణికులు చెప్పులక్షణంబులకు సత్కవుల పోడకకు వ్యత్యయముఁ దెలిపి
సకలభాషాతత్త్వశాస్త్రశ్రీసంపదన్ నాపుట్టుపూర్వపురూపు లరసి
తే॥ నాదుపూర్వరూప మెఱుంగ రాదటంచుఁ జెప్పఁ బగఁబూని యైననీచేయుసేవ
నాదు మేల్గోరి కొల్చుచున్నా మటంచుఁ జెప్పికొనునీవిపక్షులుం జేయ లేదు.
ఆ॥ పరమభక్తినైనఁ బగనైన వగనైనఁ బ్రీతినైనఁ బ్రాణభీతినైన
నాదుసేవ సేయునరుఁ బోలరు నీకు నట్లుగుట నేఁ బ్రసన్న నైతిఁదనయ.
క॥ నీయుక్తిప్రత్యుక్తులు న్యాయములుగఁ దోఁచుఁ గాని నాకాదారిన్
శ్రేయము సేకూరదు. పుత్రా యింక దురాగ్రహమ్ముదగ దుడుగ వత్సా.
ఆ॥ కట్టులేనిపాలఁతికైవడి బాసయుం గట్టు దప్పు నేనిఁ బుట్టు హాని
యిం తెఱింగి కాదె కృతులలోఁ గవులు నన్ నియమవతిని జేసి నిలిపినారు.
క॥ వ్యవహారభాషలోఁ గల నవనవసూక్తుల గ్రహించి ననుఁ బెంచుచుఁ బ్రా
క్కవిపథమున ననుఁ గొలిచెడు కవు లుండఁగ నెందు కింతకష్టము వత్సా.
ఉ॥ పిల్లల కేమి చెప్పనిది ? పెద్దల కైనను రాదటంచు న
న్నొల్లవొ బత్తిమైఁ గొలువ ? కుండఁగ నేను బ్రసన్ననాదు నే

తల్లిని నన్నుఁ గొల్వఁదగ । దా సుత యాంగ్లముపాటిసేయనే
పిల్లలమీఁద నీపిడుగు । పేరిటును వైవఁగ నీకుఁ బోలునే.

తే॥ గ్రంథకాంధ్రమ్ము నేర్పెడు కాలమందె బడులపిల్లలకేఁ గోడుబాసనైతి
గ్రామ్య మే నేర్ప నీ వన్నకరణి నేను గిరికొలేటినో యాదుఁ గాదే కుమార.

ఆ॥ ఆత్మసుతుల ప్రతిభ యాంగ్ల భారతి సేవ కప్పగించి యిట్టులైతి నేను
గొడుకకొలుకరాని కొయ్యనాటకు హేతువింత యెఱుఁగ వైతి వేమి చెపుమ.

ఆ॥ ఆంగ్లవాణి కొలువునందు సహస్రాంశమైన నన్నుఁ గొల్తు రని నేఁడు
నన్నయలును దిక్కనలును శ్రీనాథులు నెందఱో జనింప రే తనూజ.

ఆ॥ ప్రాఁదెనుంగుగమ్మ వ్రాసి భారతభాష సచ్చెనంచు గేలి సలిపినావు
తనయ నన్ను నిట్టు లనఁగూడునే నీకు శాశ్వతికిని నాకుఁ జావు గలదె.

ఉ॥ వేలకువేలు నాదుసభి ♦ వృద్ధికి వెచ్చము సేయుదాత నా
జాలికి జాలినొందుగుణ ♦ శాలియుమహోన్నతి నేనుబొందఁగా
యేలిప్రభుత్వముల్ సలుపు ♦ మేటి మదాత్మభవుండు సూర్యభూ
పాలవతంసు డెప్పుడును ♦ బ్రాపయియుండఁగ నాకులోపమే.

ఉ॥ ప్రాయము మాజె విప్రుఁడవు ♦ గ్రామ్యపుఁబిచ్చిక గొంతుగోయ వ
జ్రాయుధమేల పూనితివ ♦ యా యిది యొప్పదు కృష్ణమూర్తి శా
స్త్రీ యిటుసేఁత భారతకృ ♦ తిక్రియ కెంతయు నంతరాయమై
పోయె నెఱుంగవో దుడుకు ♦ పోకలఁబోవుట నీకుఁబాడియే.

ఉ॥ తిట్టిరి నిన్ను గ్రామ్యులని * తేఁకువలేక మతింతనీవునుం
దిట్టిన వారుఁదిట్టుదురు * తిట్టులతోడన కాలమేఁగు నీ
పట్టిన పట్టుసాగ నల * భారతమంతయుఁ జెప్పి కీర్తిచే
పట్టుము వ్యర్థవాదమప * వాదము పాల్పడుచుంగుమారకా !

తే॥ బ్రహ్మ సృష్టికిఁ బ్రతిసృష్టి పరఁగఁ జేయఁబూనినట్టి విశ్వామిత్రమౌని వోలె
భారతముమీఁద వేఱొకభారతమును బూనుని కేటి కీ తెనిపోని గొడవ.

సీ॥ ఆంధ్రపత్రిక నన్నయాది పూర్వకవీంద్రభాషలో వ్రాయింప వచ్చునయ్య
భారతిలో "యెంకిపాటలు" ప్రకటింప వలదంచు నడిగింప వచ్చునయ్య
చిత్రప్రచిత్రవిచిత్ర భాషల గ్రామ్యపత్రికల్ మాన్పింప వచ్చునయ్య
పాపపుంజమువోలెఁ బ్రబలుచుండెడు పాడువాఙ్మయమ్ము నడంప వచ్చునయ్య

తే. యచ్చుచవుకయ్యె నా సేవ హెచ్చుమయ్యె నిచ్చవచ్చిన కైతలు పెచ్చు పెరిగెఁ
బట్టి విపరీతకాలమ్ము వచ్చియుండ గ్రామ్యవిధ్వంసనము సేయఁ గలవె నీవు.

సీ॥ నామేలు మదిఁ గోరి నన్నుఁ బెంచినజగత్పూజనీయుఁడు రాజరాజు లేఁడు
నాకూర్మికొడుకు శ్రీనాథు నేలినమహోదాత యావేమభూనేత లేఁడు
నాకేడుగడయునై నను లెస్సయని మెచ్చినట్టి శ్రీకృష్ణరాయండు లేఁడు
కవుల కేనుఁగుపాడిగా నీవు లిడినన్ను రహిఁ బెంచురఘునాథరాజు లేఁడు

తే॥ ఎందఱెందఱో యాంధ్రభూమీశు లిప్పు డవనిఁ గల్గియు లేనియట్లయిరి నాకు
నొక్కరో యిద్దఱో తక్క నుర్వి నాదు గోల వినువారు లే రౌర కాలమహిమ!

క॥ వాసవతి యాంగ్లభారతి వేసములకుఁ జిక్కి ధనము వెచ్చింతురు నా
కోసం బన మదినెంతయు దోసముగా నెంతు రీసుకుల నేమందుఁ గా.

సీ॥ కాటుక కన్నీరుగాఱ నేడ్చెడునన్ను నుపలాలనముచేసి యూఱడించెఁ
బరసేవకంటె దుంపలుద్రెంచు నడవిలో మనుట శ్రేయంబంచు మదిఁదలంచి
బహుదరిద్రతను గీడ్పడియు నాసేవకై తనజీవితంబెల్ల ధారవోసె
సంపదంధులకు నంజనమూ తేమి యటంచు నాత్మానుభవము నోరారఁ జాటె

తే॥ భాగవతమును బాడినన్ బ్రౌఢఁజేసె నట్టి నాకూర్మి నిలు పేదపట్టి వంటి
కొడుకు కొకండైన లేఁడు నాకడుపునందు బోడము లేనియ నాదుఃఖ మడఁగిపోఁదె.

తే॥ కూర్మికొడుకులు నీబోట్లు కొందఱైన జగతినుండుటు నీపాటి మిగిలియుంటిఁ
బట్టి వజ్రాయుధంబింకఁ బాఱవైచి భారతము వ్రాసికొమ్మి మ్మహాపరములాదవు.

తే॥ వాదసభ లేల యీప్రతివాదిపక్ష దూషణము లేల యీపట్టిదోసఁగు లేల
నీవు నేర్చినభంగి నాసేవ చేసి నాకు సంతుష్టి ఘటియింపవే కుమార!

తే॥ నాకు నుపయుక్తములగు గ్రంథములు నిలుచు ననుపయుక్తంబులగు కృతు లణఁగిపోవు
నెవ్వరెటు వ్రాసికొన్న నాకేమి కొఱఁత వాఙ్మయంబెల్ల మత్స్వరూపంబ కాదె.

" ఆంధ్ర పత్రిక "

ఇప్పటికిది యీ మాతృభాషా సందేశము. కొందఱు పెద్దలు వ్యాకరణనియమములు ఛందోనియమములు సరళమగు భావకవిత్వమున కడ్డంకులని విసుఁగుకొనుచున్నారు. ఇఁకముందీవిషయమున మఱికొన్ని విశేషములఁ దమకువిన్నవించుకొందు. ముఖ్యమగు కోరికయిది. పెద్దలగువారెల్లరు భాషాసేవచేసి భాషాజననికి కళంకితమగు యశస్సును నిలువఁబెట్టి ధన్యులుగాతమని నిరంతరము ప్రార్థించుచున్నాఁడను.

కృతివిమర్శనము

ఆదిశైవ—ఇది యొక మాసపత్రిక - చిలుమూరు గ్రామము నుంచి చిలుమూరు పురుషోత్తమగురుక్కళుగారిచేఁ బ్రచురింపఁబడి యెడి. శివప్రతిష్ఠాధికార మాదిశైవులదే యని నిర్ధారణ చేయుచుఁ దఱచు తత్సంఘాభివృద్ధికే మిక్కిలి పాటుపడుచున్నను శివకేశవాది దేవతాలయములకుఁబోయి తత్ప్రదక్షిణ నమస్కారాదు లేరీతి నొనర్ప వలసినది యెట్లుసేవించి పుణ్యమార్జింపవలసినది మున్నగు విషయములు శ్రుతిస్మృతి పురాణాదులచేఁ జక్కగా నిర్ధారణసేయుచు సనాతన ధర్మానుసారిణియగు శివభక్తిని వ్యక్తీకరించుచుండుటచే నొక్క యాది శైవులకేకాక పలుసంఘములకును బఠనీయము- ఆదిశైవులనఁగా శివ బ్రాహ్మణులు-అనఁగా శివార్చకులు (తంబళులు) వీ రే యే దేశముల యం దెన్ని తెగలుగా నుండిరో యీ పత్రికఁ జదివినఁ దెలియఁగలదు. ప్రకృతము పానుగల్లు రాజాగారు మంత్రులై లోకమునఁ బ్రసాదించిన దేవాదాయ శాసనము వలని యనర్థములను భారతీయులకుఁ దెలుపుచు దానిని రద్దుపఱుపఁ బ్రయత్నించు నే తత్సంఘనాయకుల యుద్యమ మతిశ్లాఘ్యము. ఇట్టి వీరి యుద్యమమునకుఁ బరమేశ్వరుఁడు తోడ్పడి సిద్ధియొడఁగూర్చుఁగాక. ఈ పత్రిక వలయువారు గుంటూరు జిల్లా అనంతవరము పోష్టునకుఁ జేరిన చిలుమూరునకు వ్రాసి కొనవలయును. దీని సం॥ చందా రు 3—0—0

నాగరఖండము.

అష్టమాశ్వాసము.

కం॥ శ్రీరామభీమహానుమద్ధీరత్రయపిత్రుపదీయ! ధిక్కృతబలవ
ద్వైరిసముదాయ! విద్యాత్వారంభసహాయ! శ్రీ వరాంకుశరాయా! ౧

కం॥ అవధారు. సూతుఁగనుగొని సవినయముగ శౌనకాదిసంయమివర్యుల్
నవనవముగ మది నుద్భవమవు సంశయ మెడల నిట్టులని రొక్కుమొగిన్. ౨

కం॥ "పంచాస్యాద్రి డాక్షేత్రము నెంచి మహీదైవతముల కిచ్చినవెనుకన్
బంచోత్తరశతసంఖ్యవిరించులు చని రిప్పటికి సరిగనని యనవే? ౩

తే॥ అట్టు లాక్షేత్రమును నాగరావనీసురుల కొసంగిన దీశంకరుండొ లేక
యితరుఁడోయని సందేహమేరుపడియె. దానిఁ దీర్పంగదయ్య సూతా! వినీత! ౪

తే॥ అమ్మహేశ్వరు సాయుజ్య మద్ది యెంతొ యాలకింపంగ వేడుకయయ్యె మాకు.
నతనియాయువు హరియాయు వజునియాయు వోజ వివరింపఁగదవయ్య యుచితశయ్య"

వ॥ అనియిట్లుప్రశ్నించుటయు సూతుండు ౬

— నిమేషాది కల్పాంతపర్యంత కాలప్రమాణము —

తే॥ "ఏనుమీకువచింతు మునీంద్రులార! యవహితులరయియుండఁడు నాలకింపుఁ.
డజునియాయువు హరియాయు వవ్విధమున శివునియాయువుఁ గీర్తనసేయువాఁడ. ౭

వ॥ నిమిషములోని నాలవభాగము త్రుటియనంబడు. రెండుత్రుటులు లవమును రెండులవములు కలయుఁ బదిరేనుకలలు కాష్ఠయు ముప్పదికాష్ఠలు కలయు ముప్పది కలలు క్షణమును బన్రెండుక్షణములు ముహూర్తమును ముప్పదిముహూర్తము లహోరాత్రమును ముప్పదియహోరాత్రములు మాసమును రెండుమాసములు ఋతువును మూఁడుఋతువు లయనమును రెండయనములు సంవత్సరమును మానవుల కయ్యెడు. నా సంవత్సరములోని యుత్తరాయణము పవలును దక్షిణాయనము రాత్రియు నై దేవతల కొక్కయహోరాత్రమగుఁ. బదిరేడులక్షల యిరువదియెనిమిదివేల మనుష్యవత్సరముల మొదటిదగు కృతయుగంబును బన్రెండులక్షల పదియాఱువేల వత్సరంబుల రెండవది

యగు త్రేతాయుగంబును నెనిమిదిలక్షల యిరువదినాలుగువేల వత్సరంబుల మూఁడవది యగు ద్వాపరయుగంబును నాలుగులక్షల ముప్పదిరెండువేలవత్సరంబుల నాలవదియగు కలియుగంబును నిర్దిష్టంబు. ఈయుగచతుష్టయము వేయిమాఱులుతిరిగివచ్చిన బ్రహ్మ కొక్కదినంబగు. నట్టిదినంబుల ముప్పదింట నొకమాసంబును నట్టిమాసంబుల పండ్రెండింట నొకవత్సరంబును గా బ్రహ్మ యట్టిసంవత్సరములు నూఱుగురవఱకు జీవించు. బ్రహ్మసంవత్సరము విష్ణువున కొక్కదినసమయ్యెడి. నారాయణుఁడు నిజమానంబున నూఱేండ్లు జీవించు. విష్ణుసంవత్సరము శివున కొక్కదినంబగు. నాశివుండును బూర్వోక్తక్రమం బున వర్షశతంబుజీవించు. బ్రహ్మవిష్ణుమహేశ్వరులకును గంధర్వోరగ రక్షఃప్రముఖ సర్వదేహులకును నొక్కొక్క యహోరాత్రమున కిరువదియొక్క వేయి యాఱునూఱు ల యుచ్ఛ్వాసనిశ్వాసములు నడుచుచుండు. నా యుచ్ఛ్వాసనిశ్వాసము లొక్కపలమును నఱువదిపలము లొక్కనాడియు నఱువదినాడు లొక్కయహోరాత్రమును నయ్యెడి. సదాశివుని యుచ్ఛ్వాసనిశ్వాసములకు లెక్కలే. దందువలన నతం డక్షయుండనంబడియెడి. నెవరు బ్రహ్మజ్ఞాన సహితులై సదాశివుని బొందుదురో వారు నక్షయులయ్యెదరు. సత్యముచెప్పుచుంటి" నని నుడువుటయు శౌనకాదు లిట్లనిరి. ౮

కం॥ "నూఱేండ్లునిండుటయు నజనారాయణఫాలలోచన ప్రముఖులకే
యారీతినాశమొదవిన నేరీతిని ముక్తిగలుగు నితరుల కింకన్? ౯

ఆ॥ అల్పజీవులైన యట్టి మనుష్యులే ముక్తులగుదురనుచు బుధులు సెప్ప
వారిమాటలెల్ల వమ్మయిపోవంగ నిట్లుచెప్పుచుంటి వేల యార్య!" ౧౦

వ॥ అని యిట్లడుగుటయు వెండియునూతుండు ౧౧

తే॥ "ఆదియుంతములేక సంఖ్యావిహీనమగుచునుండెడి కాలమం దజహరీశు
లాత్మకతవర్ష సంపూర్తియగుడు నాశమొంది రెందఱో యణువులచందమునను. ౧౨

వ॥ బ్రహ్మజ్ఞానంబుపడసిరేని దేవతలకేకాదు మనుష్యులకును ముక్తిగలుగుటకు సంశయములేదు. నల్లులు దోమలు మున్నగు పురువులు మనుష్యులచేత గణింపఁబడక యెట్లు పుట్టి గిట్టుచుండునో యట్లు మనుష్యులును నింద్రాదిదేవతలచే గణింపఁబడక పురువులువోలెఁ జూడఁబడుచుందురు. దేవతలకు మనుష్యు లెట్లు కీటస్థానమందుండిరో యవ్యక్త జన్ముఁడగు బ్రహ్మకు దేవతలు నట్లని యెఱుంగునది. బ్రహ్మయు విష్ణువున కట్లుండెడు. బ్రహ్మవిష్ణువున కెట్లు కీటసదృశమో యట్లవిష్ణువును శివశక్తులచేఁ దలంపఁబడు. నెట్లు విష్ణువా శివశక్తులకుఁ గ్రిమితుల్యుఁడో సదాశివునకు వారును నట్లయ్యెదరు. యజ్ఞాది సత్కర్మానుష్ఠానంబునఁ బూతచేతస్కులై బ్రహ్మజ్ఞానంబు గడించినఁ బరాత్పరుఁడగు సదాశివుని జేరెదరు. సంపూర్ణదక్షిణలైనను గేవలాగ్నిష్టోమాది యజ్ఞంబుల వలన స్వర్గాది లోకంబులకుఁబోయి పృథగ్విధంబగు భోగంబు లనుభవించి తత్ఫ

ణ్యక్షయానంతరము దిరిగి మహీతలంబునకు వచ్చెదరు. బ్రహ్మజ్ఞానద్వారంబునఁ బరాత్పరుఁగలసిన వారికిఁ బునర్జన్మము సంభవింపదు కావునఁ బ్రయత్నపూర్వకంబుగా బ్రహ్మజ్ఞానము సంపాదించునది. యభ్యాసపరున కొకజన్మమందే జ్ఞానపరిపూర్తి కాక కొఱతపడినను ద్వితీయజన్మంబున ద్విగుణమై తృతీయజన్మంబునఁ ద్రిగుణమై యిట్లు ప్రతిజన్మంబున నేకోత్తరాభివృద్ధియగుటయు మెల్లమెల్లన బహుజన్మంబులకేని బ్రహ్మంబునఁగలయు" నని వాక్రుచ్చుటయు మరల శౌనకాదు లిట్లనిరి. ౧౩

కం॥ "నరులకు బ్రహ్మజ్ఞానము ధర నెవ్విధమునను గలుగుఁ? దత్సంగతి నీ
వెఱుఁగుదువేని వచింపుము కరుణాదృష్టులను మమ్ముఁ గాంచి మహాత్మా!" ౧౪

వ॥ అనియిట్లు ప్రార్థించుటయు సక్కథకుండు ౧౫

కం॥ మానవులకు వెస బ్రహ్మజ్ఞాన మిటుల్గలుగుననుచుఁ జక్కఁ వచింపం
గా నాకు శక్తియెక్కడి? నేనెఱుఁగక మీకుదాని నెట్లువచింతున్? ౧౬

వ॥ అయినను మత్పిత్రుపదిష్టంబగు బ్రహ్మజ్ఞానకారణంబు వచించెద వినుండు. హాటకేశ్వరక్షేత్రంబున బ్రాహ్మణక్షత్రియకన్యలచే నిర్మింపంబడి బ్రహ్మజ్ఞానప్రదంబులగు రెండుతీర్థంబులుగలవు. తత్తీర్థద్వయంబునం దష్టమీచతుర్దశీదినంబుల నొక్కయేడాది నీరమాడి గర్తమధ్యంబున సుగుప్తంబులై కుమారిచేఁ బూజింపఁబడుచు సుప్రసిద్ధంబులైయున్న పాదుకలఁ బూజించువానికి వత్సరాంతంబున బ్రహ్మజ్ఞానంబుగలుగు. స్వదర్శనఫలంబుగలుగుటకై యాపావలందు శక్తిచే నుంపఁబడియుండె. ముక్తికాములగు లోకుల కవి బ్రహ్మజ్ఞానసుఖావహంబులు. నాతండ్రి యచటికేగి జ్ఞానవంతుఁడయ్యెఁ. దదాదేశంబున నే నచటికరిగి యొకసంవత్సరంబుండి పావుకోళ్ళ నర్చింప జ్ఞానంబుగలిగినది. తత్ప్రసాదంబున లోకులవలన నేనువినిన యత్కించిత్పురాణశ్రేష్ఠము నిలిచియున్నయది. భూతభవిష్యద్వర్తమానములఁ దెలిసికొనుచున్నవాఁడ. సూతత్వకారణంబున వేదపఠనంబొకటివిడిచి భర్తృయజ్ఞమునిచాడ్పునఁ దదర్థమంతయుఁ దెలిసికొనుచుంటిఁ గావున ముక్తిగావలెనన్న నచటికరుగుఁడు. స్వర్గప్రదంబులైనను బునరావృత్తికారకంబులగు నీసత్రంబులవలన నేమిగానున్నది? సంవత్సరాంతంబున బ్రహ్మజ్ఞానంబుగలుగుఁగాన నందుఁజని మనుష్యులకు సిద్ధిదంబులగు పాదుకలం గొల్వుఁ"డని యనుటయు మఱియు మహర్షులిట్లనిరి. ౧౭

ఉత్సాహము॥ బాగుబాగ హోమహాత్మ! ప్రాకటోపదేష్టవై
లాగితివి భవాబ్ధినుండి లలిని దరికి మమ్ములన్.
సాఁగుచున్నయట్టిదీర్ఘసత్రముల్ ముగించి వే
వేగ మేముగూడ నటకు వెళ్ళఁగలము ప్రీతిమై. ౧౮

—• బ్రహ్మక్షత్రియకన్యల వృత్తాంతము. •—

ఆ॥ హాటకేశ్వరమున నవనీసురావనీనాథపుత్రికలు ఘనంబులైన
తీర్థములను రెండు దిట్టలై నిర్మించిరని వచించియుంటి వనఘ! నీవు. ౧౯

ఉ॥ కారణమేదొ పెద్దగను గానఁగరావలెఁగాదె కన్యలై
భీరులకే యశక్యమగు తీర్థములన్ రచియింపఁ. గాన న
వ్వారికథన్ సమగ్రముగ వర్ణనఁజేసి తదీయపాదుకా
భూరిమహాత్త్వమంతయు సుబోధము సేయుము రోమహర్షణీ!" ౨౦

వ॥ అనవుడు వెండియుసూతుండిట్లనియె. ౨౧

తే॥ "తొల్లి ఛాందోగ్యుఁడను పేర దొడ్డబ్రాహ్మణుండొకండుండె నాగరఖండమందుఁ
దనదుగోత్రంబునంబుట్టు ధరణిదేవులెల్ల ఛాందోగ్యులను ఖ్యాతి నెనయుచుండ. ౨౨

వ॥ కృత్స్నసామవేదవిదుండై గృహస్థాశ్రమమందుండు నాభూసురున కపర
వయస్సున ౨౩

సీ॥ గుణములన్నింటికిం గుదురైనమణిపేటి యఖిలలక్షణముల కాలవాల
మరవిందసుందరాత్యంత విశాలాక్షి లలితనితంబాంతలంబకేశ
పార్వణశర్వరీట్ప్రతిమాన రుచిరాస్య యమృతనిష్యంది బింబాధరోష్ఠి
విశ్వంభరోపమ విపులకటీభాగ యఖిలాంగసంగత హ్రస్వలోమ
పంచసూక్ష్మ త్రిగంభీర బహుళశోభ సప్తరక్తయు నగు కన్య జననమంది
శుక్లపక్షీయ శశిలేఖచొప్పునను జనులకు నానందకరయగుచు లలిఁ జెలంగె. ౨౪

వ॥ అపరవయస్సువచ్చెనని యనపత్యతం గుందుచు మండపాంతంబున బ్రాహ్మణులఁ బూజింప వారు ప్రసాదించినది కావున ఛాందోగ్యుఁ డాబిడ్డకు బ్రాహ్మణి యని నామకరణంబు గావించె. నాశిశువుదయించిన దినంబుననే యానర్తదేశాధినాథునకును నట్టిదె యొకబిడ్డపుట్టి స్వీయకాయప్రభాపటలంబుచే సూతికాగృహంబునంతయు రత్నఘటంబునంబోలె సుప్రభంబొనర్చుటయు జనకుఁ డాయమను రత్నవతియని పిలువందొడంగె. నంత నయ్యిరువురు కన్నియలు నగ్గలంబగు స్నేహంబుఁజేసి యొకకంచమునఁ దించు నొక్కపక్కఁ బరుండుచు నొకరిఁజూడకున్న నొకరు బ్రదుకలేనంతటి స్థితికి వచ్చిరి. పదపడి యెనిమిదవయేట వివాహంబు సేయుటకుఁ దండ్రి వరాన్వేషణాదికంబున కుపక్రమించుటయు బ్రాహ్మణి తచ్చేష్టితంబెఱింగి సఖితోడి వియోగంబునకు భీతిల్లి కన్నీళ్ళు గార్చుచుఁ గడుదీనవదనంబున గద్గదస్వరంబుతో రత్నవతిం గూర్చి యిట్లనియె. ౨౫

కం॥ "చెలియ! వివాహము సేయఁగఁ దలపెట్టినవాఁడు నాదుతండ్రి యపుడె. ని
చ్చలు నీకు నాకుఁ దొల్లిటివలెఁ గలసియు మెలసియునికి వర్తింప దిఁకన్" ౨౬

వ॥ అని యిట్లు వక్కాణించుటయు వజ్రపాతోపమంబగు తద్వాక్యంబు శ్రవణించి సఖియైన రత్నవతి వ్యాకులితేంద్రియయై బ్రాహ్మణిం గౌఁగిలించుకొని రోదనంబు సేసెఁ. దదాక్రందనంబు విని యాపిల్లతల్లి మృగావతి సంభ్రమంబునం జనుదెంచి ౨౭

తే॥ "ఏలయేడ్చెదు బిడ్డ! నిన్నెవరుగొట్టి? రెవరివలనను నీకేమి యెరుపడియెఁ?
చెప్పుమవ్వారి పేరులు శీఘ్రముగను. బట్టి తెప్పించి కొట్టింతు. భయమదేల" ౨౮

వ॥ నావుడు రత్నవతి యిట్లనియె. ౨౯

మ॥ "వినుమీ బ్రాహ్మణి నాకుఁ బ్రాణసఖి. యీ వేదండరాడ్యానకున్
జనకుండియ్యెడఁ బెండ్లిసేయుటకుఁగా సంకల్పముంజేసె. నో
య్యన నత్తింటికిఁ గూడఁబంపునఁటఁ. డాయబ్జాననం బాసి యే
క్కనిమేషంబును నుండఁజాల జననీ! కాఁబట్టి దుఃఖించెదన్" 30

వ॥ అనవుడుమరలమృగావతి 3౧

చం॥ "ఇటులగుచోఁ గుమారి! నినునిచ్చెడిరాజు పురోధకుండఁడే
వటువగు నొక్కపుత్రకుఁడు. వానికి నీసఖి నీయఁజేతు. న
చ్చటను యథాక్రమంబుగను సఖ్యమువీడక నీవు నాపె యు
త్కటసుఖమొందఁ గాఁగలరు. కావున నేటికి రోదనంబిఁకన్" 3౨

వ॥ అనిచెప్పి యారాజ్ఞి ఛాందోగ్యుఁ బిల్వఁబంచి సవినయంబుగా నిట్లనియె. 33

శా॥ "ఏతన్మత్సుత త్వత్సుతన్ విడిచి తా నేకక్షణంబేని సం
ప్రీతిన్ వర్తిల. దట్లు నీసుతయు నాబిడ్డన్ విడంజాల. దీ
రీతిన్ భేదములేక యొండొరులు వర్తింపంగ నవ్వారలన్
దాతా! యెల్లెడఁబాపఁగావలెనొ చిత్తంబందు యోజింపవే. 3౪

ఉ॥ కావున నస్మదుక్తవిధిఁ గార్య. మడేమన మత్కుమారి నే
జ్యావరసూతికిచ్చి యుపయామమొనర్తు. తత్పురోహితుం
డౌవసుధామరాత్మజున కర్పణసేయుము నీదుబిడ్డ. న
ష్టీ వనజాక్షులిర్వురికి నెట్టివియోగము నుండకుండెడిన్" 3౫

వ॥ అనియిట్లువాక్రుచ్చుటయు ఛాందోగ్యుండు 3౬

కం॥ "నాగరునివదలినాగరుఁ డేగుణవంతునకు నేని యీఁదగదు సుతన్.
బాగగుననియిచ్చినచో నాగరుఁడే కాఁడువాఁడు. నరకమునఁ బడున్. 3౭

ఆ॥ కాన మామకీనకన్యక సర్వథా యీయనేను నాగరేతరునకు.
నీవిధమున నిశ్చయించుకొనినవాఁడఁ. దలఁపవలదు దన్యథా సురాజ్ఞి!" 3౮

వ॥ అనివక్కాణించుటయు బ్రాహ్మణియిట్లనియె. 3౯

చం॥ "పతినిగ్రహింప నేను. సుతపంబు నొనర్చెద. బ్రహ్మచర్యమే
వ్రతమిఁక నాకు. నిష్ఠుఁడగు వానికి నిత్తురుగాక మత్సఖిన్.
గృతమగు నానివాస మటు. నీవు బలాత్కృతిపై ననున్ వివా
హిత నొనరించెదేని త్యజియించెదఁ బ్రాణము లేను నాయనా! ౪౦

కం॥ నిప్పుకలలోనఁ దూఁకియొ యప్పులఁబడియో విషాన్వితాన్నము దినియో
తప్పక ప్రాణము విడిచెద. నప్పా! విని శక్యమైనయది చేయు మిఁకన్" ౪౧

వ॥ అని యిట్లు ప్రతినపట్టుటయు నా పెనిశ్చయం బెఱింగి యాబ్రాహ్మణుండు స్త్రీహత్యాపాపభయంబున వందుగుచు మందిరంబునకరిగె. నాకె సంత్యక్తపితృసాహ్వాదయు సంప్రాప్తయౌవనయు నై సంతతంబును సఖియైన రత్నవతితోడం గూడి సంతసించుచుండె. నంత యౌవనోపేతయు ననుపమానరూపయు నగు నాత్మజాత నవలోకించి యానర్తదేశాధిపతి ౪౨

—: బృహద్బలుండు చమత్కారపురమునకు వచ్చుట :—

తే॥ "కార్యకారణలోభియై కర మనర్హుఁడైనవానికిఁ దనకూఁతురైన కన్య
నెవఁడొసంగునో వాఁడు రౌరవసమాఖ్యఘోరనరకంబునందునఁ గూలఁగలఁడు"

వ॥ అని కన్యాప్రదాన విషయమై పెద్దయుంబ్రొద్దు చింతించియుఁ దగినవరుం గానక సకలదేశస్థితులగు చిత్రకారుల రావించి ౪౪

చం॥ "అరుగుఁడు సర్వదేశముల కచ్చటి రాచకొమాళ్ళ రూపముల్
సరిగ లిఖించి చిత్రపటసంచయముం గొని తెండు. వానిఁ దా
వరుసఁగఁ జూచి యిష్టుఁడగు వానివరించును మత్కుమారి. యీ
కరణి నొనర్ప నుండదిఁక గట్టిగ నాయెడ దోస మింతయున్" ౪౫

వ॥ అనినవిని చిత్రకారులందఱుం బయనమై ధరణీతలంబునంగల సకలక్ష్మానాథుల గృహంబులకు నరిగి రూపౌదార్య గుణోపేతులును యౌవనవంతులు నగు రాజకుమారుల రూపంబులు లిఖించికొని యానర్తాధిపతి యాదేశంబునం గ్రమంబుగా రత్నవతికిఁ గనఁబఱచుటయు వారిలో దశార్ణాధిపతియగు బృహద్బలుం డాకెచే వరింపఁబడియె. నంత నానర్తపతి సంతసించి బ్రాహ్మణులఁ గొందఱఁ దద్దశార్ణదేశంబునకుఁ బ్రయాణంబు సేసి వారిం గూర్చి యిట్లనియె. ౪౬

చం॥ "అరిగి దశార్ణదేశమున కచ్చట నేలికయౌ బృహద్బలున్
గుఱిచి మదీయపుత్రికను గూరిమినిచ్చెదఁ, న త్రిలోకసుం
దరిని వివాహమాడఁ ద్వరితంబుగ రమ్మని నేను జెప్పిన
ట్లెఱుఁగఁగఁ జెప్పి తోడుకొని యిందరుదేరుఁడు భూసురోత్తముల్!" ౪౭

వ॥ అని యిట్లు చెప్పిపుచ్చుటయు వారు బృహద్బలుఁ జేరనరిగి యానర్తనాథు వాక్యంబులన్నియు వాక్రుచ్చిరి. బృహద్బలుండు సంతసించి చతురంగసైన్యసహితంబుగం బయనమై యటకుఁ జనియెఁ. దత్కాలంబున వేదవేదాంగపారగుఁడగు విశ్వావసు

—: పరావసుపుజలభ్రాంతినిమద్యము ద్రావుట :—

వసు నాగరబ్రాహ్మణున కపరవయస్సున జన్మించి యతనికిఁ బ్రాణసముండై యున్న పరావసువనువాఁడు వేదాధ్యయనతత్పరుండై యౌవనంబువచ్చుటయు హాస్యశీలురగు సంగడీండ్రంగూడితిరుగుచు మాఘమాసంబున నొకనాఁటిరేయి యుపాధ్యాయ గృహంబునుండి వేశ్యాగృహంబునకుఁ బోయి దానిశయ్యఁ బన్నుండి దర్పకాహవ పరిశ్రాంతి నేర్పడిన దగదీర్చుకొనుటకుఁగాఁ దన్మంచాధః ప్రదేశస్థమగు సురాభాండంబు నిజాచమనయోగ్యంబగు జలకలశభ్రాంతి నందుకొని నిద్రాలస్యసమోపేతుఁడగుట నిశాశేషంబునం దామద్యంబు నోటఁబోసికొని యొక్క గుక్కెడుమ్రింగి యెఱింగి యక్కలశంబు నేలఁబడవైచి బిట్టు చింతించి ౪౮

కం॥ "కట్టా! నిద్దురమత్తున నెట్టివికారంపుఁజేఁత నేనొనరిచితిన్.
ముట్టుకొనఁదగనిమద్యము పట్టుకొని స్వయంబ త్రావఁ బాల్పడినాఁడన్. ౪౯

కం॥ ఏమియొనరింపవలెనిఁక. నేముఖమునఁ దగుదుననుచు నిలఁ దిరుగవలెన్.
నే మును ప్రాయశ్చిత్త మదేమైన నొనర్చికొనుట హితమగు నింకన్" ౫౦

వ॥ అని నిశ్చయించుకొని ప్రొద్దుపొడుపున శంఖతీర్థంబునం గ్రుంకి సశిఖంబుగా క్షౌరంబుచేయించుకొని బ్రహ్మఘోషపరాయణుండై శిష్యసహితంబుగా బ్రహ్మాసన మందున్న యుపాధ్యాయు డాయఁబోయి యంత్యజుండువోలె దూరంబున నిలుచుండుటయు సహాధ్యాయు లతని గేలిసేయుచు మాటిమాటికిం గొనవ్రేళ్ళ బోడితలం గొట్టఁగడంగిరి. తత్ప్రహారంబులకుఁ దాళలేక కనులనిండ నీళ్ళుదెచ్చుకొని దీనవదనుండై యున్న యాతని విలోకించి యుపాధ్యాయుండు ౫౧

కం॥ "ఏమోయితండ్రి! నీమొగ మీమాదిరినున్న? దెవ్వ రేమనినారలో?
సామీప్యమునకువచ్చి యథామతిఁగూర్చుండు మేల దవ్వరిగ దిటుల్" ౫౨

వ॥ అనియోదార్చుటయుఁ బరావసువిట్లనియె. ౫౩

ఉ॥ "భోగముకొంపకేగి జలపూర్ణఘటభ్రమ మద్యభాండమున్
జేఁగొనిత్రాఁగి నీదు పదసేవ కయోగ్యుఁడనైనవాఁడ నే
నో గురువర్య! కాన నెదియుక్తమొ నిష్కృతి చెప్పు. మద్ది వే
వేగమ చేసికొందుఁ బృథివీసుమనఃపరిషత్తునందునన్" ౫౪

వ॥ అనియిట్లువాక్రుచ్చుచుండుటయుఁ దత్సవయస్కులగు బ్రహ్మచారు లతని వేశ్యాలంపటుతం బరిహాసించుచు ౫౫

ఆ॥ "రాజుకూఁతురైన రత్నవతింజేరి యాపె చనులు రెండు నమరఁబట్టి
పెదవిఁగొఱుకుదేని పెద్దప్రాయశ్చిత్తమగును. దుష్కృతంబు నంత పొందదు" ౫౬

వ॥ అనివక్కాణించుటయుఁ బరావసువిట్లనియె. ౫౭

ఉ॥ "కాదువయస్యులార! యిది కాలము గేలియొనర్పమీకున
న్నే దురవస్థలోఁబడి యేడుచుచుంటిని. బాల్యమైత్రి ను

త్పాదితమైన మీకరుణ శుద్ధయు నాపయి నుండెనేని యా
ర్యాదివిజాళిఁ గూడుకొని వేగమ చెప్పుఁడు తగ్గనిష్కృతిన్ " ౫౯

వ॥ అనియిట్లు వక్కాణించుటయుఁ దాను జింతించుచుఁ దత్సమయమ్మున విశ్వావసువు పాలి కరిగి యాసమాచారంబు వారు చెప్ప, రతండును గర్ణకఠోరంబగు నవ్వార్త విని దుఃఖించి భార్యకుఁ జెప్పి తత్సహితంబుగం జిత్తనమువలనఁ బ్రతిపదంబునఁ బడఁబోవుచుఁ గొడుకుకడ కరిగి బాష్పగద్గదవాక్యంబుల హాపుత్రా! యేమిపనిచేసితి విరాయని పెద్దపేరెలుంగున నార్చుటయు నతం డఖిలంబును నివేదించి యాత్మపరిశుద్ధికై ప్రాయశ్చిత్తము చేసికొందుననియె. నంత విశ్వావసువు వేదవిదులగు విప్రులం దదర్థమై రావించె. బదంపడి పరావసు వాబ్రాహ్మణుల యెదుట నిల్వఁబడి దోసిలొగ్గి.

తే॥ మత్కమండలువను భ్రాంతి మద్యరసము ఘనసతీభాండమందుండఁ ద్రావినాఁడఁ.
దెలియ కీరాత్రిసలిపిన కలుషమిద్ది. తగిననిష్కృతిసెప్పుఁడు శుద్ధత ఘటింప" ౬౦

వ॥ అని వచించుటయు వారు ధర్మశాస్త్రములఁ దిలకించి ౬౧

సీ॥ ఎవరు నా కెనగారు భువిలోననని మదిం బర్వుచుండిన మహాగర్వమునను
నెదొప్రిసక్తిని నుదయించి క్రమంబుగాఁ గొండంతయైయుండు క్రోధమునను
దోషితోఁ దనకుఁ బ్రాదుర్భూతమైయున్న చిరకాలికంపు మస్నేహమునను
ఖండితంబుగఁజెప్పఁగా నడ్డుగలిగించు ప్రభవసిద్ధ భయస్వభావమునను
హెచ్చుతగ్గుచేసి యెట్లొ ప్రాయశ్చిత్తమును వచించువాని నెనయఁగలుమ.
మట్లుగానఁ దగినయది చెప్పుదుము మేము. చేతనైనఁ బోయి చేసికొనుము " ౬౨

వ॥ అనినుడువుటయుఁ బరావసు విట్లనియె. ౬౩

మ॥ " భవదుక్తంబు నొనర్పకుండిన మిముం బ్రశ్నింపఁగా నేటికి ?
లైవరీక్షించిరి మద్యపాయినగు న న్నిక్లాటఁ బ్రాణాంతకం
బవుఁగా కయ్యది. మీరు యుక్తమగు ప్రాయశ్చిత్తమే చెప్పుఁడీ
యవనీదేవులు ! శేకయున్న యెడ మీ కత్యంతపాపంబగున్ " ౬౪

వ॥ అనవుడు బ్రాహ్మణులు ౬౫

కం॥ తెలిసి కలుద్రావ నంతటి సలసలక్రాగెడి పయిండి స్వాద్యము. మఱియున్
దెలియకత్రావినఁ దప్తజ్వలనాభాజ్యంబు ద్రావఁజను నంతయ తాన్. ౬౬

కం॥ ఓయగ్రజన్మ మాచేఁ బ్రాయశ్చిత్తంబు నీకుఁ బరికీర్తిత. మీ
చాయం జేయంగలిగినఁ బోయి వెసం జేసికొనుము. పొందెద్దుశుద్ధిన్ " ౬౭

వ॥ నావుడు మరలఁ బరావసువిట్లనియె. ౬౮

తే॥ " ఒక్కగండూషమును గ్రోలియుంటి మద్య. మార్యులార ! త్వదాదేశ మవధరించి.
యగ్నితుల్యంబు గావించి యంతనెయ్య గ్రోలెద శరీరసంశుద్ధిఁగోరి యిపుడె " ౬౯